

హస్తకళలకు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వరంగల్ జిల్లా జనగాం మండల పెంబర్తి గ్రామంలో అంబాల మల్లాగౌడ్ - పెంటమ్మ దంపతులకు జన్మించాను. చిన్న తనం నుండి ప్రజా సమస్యలపైన విద్యార్థి, యువజన గౌడ ఉద్యమాల్లో పాల్గొనడం జరిగింది. దాదాపు పదిహేను సంవవత్సరాలు. గౌడ, విద్యార్థి యువజన ఉద్యమాల్లో పాల్గొనడం, దానితోపాటు గ్రామీణ చేతివృత్తిదారుల సమస్యలపై వెలువడిన వృత్తిదారులు మాస పత్రికలో నాలుగు సంవత్సరాలు జర్నలిస్టుగా పనిచేయడం జరిగింది. ప్రముఖ పత్రికలకు వ్యాసలు రాస్తునే ప్రస్తుతం కల్లు గీత వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా పనిచేస్తున్నాను. గౌడుల సమస్యలపైన గతంలో సురపానం కల్లు గీత ఫిలిమ్ డాక్యుమెంట్రీ చిత్రాన్ని తీయడం గౌడ్ అస్థిత్వం పుస్తకాన్ని రాయడం, గ్రామీణ వీరవనితలైన మేడరం సమ్మక, సారాలమ్మలపైన 'పుస్తకాన్ని' నాస్వీయ రచనలో వెలవడినవి. అనేక గౌడ ఉద్యమాల్లో పాల్గోంటు, ప్రస్తుతం గౌడ వృత్తిలో మరణాలపై. సుదీర్ఘంగా అధ్యాయనం చేసి. అనేక వ్యక్తులను కలిసి వారి అభిప్రాయాలను సేకరించి మరణాలపై పుస్తకాన్ని తీసుకురావాలని చేసిన ప్రయత్నాన్ని ఆదరిస్తారనీ ఆశిస్తూ...

మీ

అంబాల నారాయణగౌడ్

గీతవృత్తిలో మరణాలు ఎన్నాళ్లు?



అంబాల నారాయణ గౌడ్

గీతవృత్తిలో మరణాలు ఎన్నాళ్ళు?

అంబాల నారాయణగౌడ్

మల్లాగౌడ్ సాహితీ సంస్థ
హైదరాబాద్

గీతవృత్తిలో అశువులు

బాసిన వారికి

అంకితం

రచయిత

అంబాల నారాయణగౌడ్

గీతవృత్తిలో మరణాలు ఎన్నాళ్ళు?

ప్రచురణ : మే, 2008

రచన : అంబాల నారాయణగౌడ్

ముద్రణ / ప్రతులకు:

మల్ల గౌడ్ సాహితీ సంస్థ

1-8-4/3, స్ట్రీట్ నెం. 13, చిక్కడపల్లి, హైదరాబాద్

సెల్ : 9949652024

ప్రతులు : **1000**

వెల : **రూ. 20/-**

డి.టి.పి.:

వి.జి.యస్. గ్రాఫిక్స్

చిక్కడపల్లి, హైదరాబాద్, సెల్ : 9247332682

కవర్ డిజైనింగ్

నవీన్ క్రియేషన్స్

చిక్కడపల్లి, హైదరాబాద్, సెల్ : 9866398826

ప్రింటింగ్ :

శ్రీ సాయి కేశవ గ్రాఫిక్స్

చిక్కడపల్లి, హైదరాబాద్

ఫోన్ : 040 - 645862220, 9246333837

నా మాట

నా మాట

నేను 15 సంవత్సరాలనుండి కల్లు గీత ఉద్యమాలలో పనిచేయడం జరుగుతుంది. స్వతహాగా గీతవృత్తి చేసిన అనుభవం ఉంది. వృత్తిలో గీత పనివారు ఎదురుకుంటున్న సమస్యలు, బాదక సాదకలు, అన్నీ తెలిసి ఈ పుస్తకం రాయాలని సంకల్పించి, మీ ముందు నా అభిప్రాయాలను ఉంచాను. గీతవృత్తి ఎంతో క్రమశిక్షణ కలిగిన వృత్తి సరిహద్దుల్లో సైనికులు ఎంత కర్తవ్యదీక్షతో పనిచేస్తారో... కల్లుగీత పనివారు అంత దీక్షతో వృత్తి చేయాలి పెళ్లిలు అయిన చావు... బ్రతుకు ఏదైన ఒక్కపూట తాడు ఎక్కకుండ ఉండలేని దీక్ష దక్షతలతో చేసే వృత్తి కల్లుగీతవృత్తి. అంతేకాదు అంత ప్రమాదకరమైన వృత్తి. మరీ ఏదీలేదు. ఇందులో నేను చాల విషయాలను చర్చకు తీసుకురావలసిన అవసరం ప్రస్తుతం ఉన్నదని బావిస్తున్నాను. ప్రస్తుత పరిస్థితుల్లో గీత వృత్తి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది. ప్రభుత్వాలు, ఉద్యమ సంఘాలు చాలావరకు గీతవృత్తి ఆదాయాన్ని చైతన్యాన్ని ఎంతో ఉపయోగించుకున్నవి. ప్రస్తుతం గీతవృత్తి ఆదాయం ప్రభుత్వాలకు అంతగ అవసరం లేదు. ఎందుకంటే ప్రభుత్వాలకు వందల కోట్ల రూపాయలు విదేశీ మద్యం ద్వారా వస్తుంది. ఇక ఉద్యమ సంఘాలకు కల్లుగీత వృత్తితో అంత అవసరం లేకుండ పోయింది. ఎందుకంటే మొదట కల్లు గీతవృత్తిదారులకు అనేక ఉద్యమ సంస్థలు తమ పార్టీ నిర్మాణలకు ఉపయోగించుకున్నవి. ప్రస్తుతం కల్లుగీతలో ఆ సంఘాలకు, ఆ పార్టీలకు అంతగా అవసరం లేదన్న నిర్ణయానికి అవి స్పష్టంగా నిర్ణయించుకున్నవి. ప్రశ్నించే తత్వం, రాజకీయ చైతన్యం గౌడుల్లో పుష్కలంగా వచ్చింది కాబట్టి ఎలాగైన పక్కన పెంటాలని కొన్ని రాజకీయ పార్టీల ఆలోచన. ఒకవేల ఉన్న కూరలో కరెవు పాకుల ఉపయోగించుకునే పరిస్థితులలో ఉంటాయి తప్ప అంతకన్న ఒక్క విషయంలో గీతవృత్తిదారుల సమస్యపైన స్పందించే పనిలో లేకుండ ఉన్నవి. ఈ రోజు కల్లుగీత పనివారికి ఎన్నో సమస్యలు ఉన్నవి. ప్రస్తుతం వస్తున్న ప్రపంచీకరణ, వస్తు వినియోగంలో ప్రజల అభిరుచులు, ఆధునీకరణ, మొదలగు అనేక విషయాల్లో మార్పులు జరిగినవి. వృత్తిలో కూడ టెక్నాలజీ రావలసిన అవసరం ఉంది. ఈనాడు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ఎన్నో

మార్పులు వస్తున్నవి. ప్రస్తుతం గీత వృత్తిలో టెక్నాలజీ రావలసిన అవసరం ఉంది. లేకుంటే గీత వృత్తి చేయడానికి రానున్న రోజుల్లో ఎవరు మనిలే పరిస్థితిలేదు. ప్రమదాలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నవి. 2001 నుండి 2008 వరకు ఆరువేల మంది వృత్తిదారులు గీతవృత్తిలో ప్రమాదాలకు గుర్రై చనిపోవడం, శాశ్వత వికలాంగులు కావడం జరిగింది. దీన్ని బట్టి సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సమస్యలు ఎన్నో ఉన్నాయి. పరిష్కరించే వారు కరువైనట్టు ఉన్నారు. ప్రభుత్వాలు సైతం కల్లుగీత ఉద్యమాలను పట్టించుకున్న పాపన పోలేదు. జనాభారీత్య కోటిమంది ఉన్న మన సమస్యలను, హక్కులను ఆందోళనను, సమస్య పరిష్కారాన్ని ఎడవ చెవితో విన్న పాపాన పోలేదు. అందుకు ప్రత్యేక నిదర్శనం 767 జీ.వో కల్లుగీత సంఘల ఆందోళనలు తాటాకు చప్పట్లలాగే మిగిలిపోయినవి. దానికి ప్రత్యేక కారణం గౌడుల అనైక్యతే కారణం. అనేక సామాజిక ఉద్యమాలు ఎంతో విజయవంతమైనవి ప్రభుత్వము సైతం వారి డిమాండ్లను వింటున్నవి. సమస్యలు పరిష్కరిస్తున్నవి. ఒకవేల ప్రభుత్వాలు వినకుంటే, వినేల ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాలతో పనులు చేయించుకుంటున్నారు. మరి కల్లుగీత వారి విషయంలోనే ప్రభుత్వాలు ఎందుకో చేతులు దులుపుకునే విధంగా వ్యవహరిస్తుంది. ఒకవైపు వ్యవసాయ రంఘానికి వేలకొట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వం, గీతవృత్తి దారుల ఎక్స్‌గ్రేషియో బీమా కంపెనీలకు అప్పగించడం, కల్లు దుకాణాలను మూసివేయడం చేసింది. గీతవృత్తిదారులకు కేటాయించిన కార్పొరేషన్‌కు ఎలాంటి రుణాలు అందించక పోవడం, వృత్తిలో 80 సంవత్సరాలు పై బడిన వృద్దులకు ఎలాంటి పెన్షన్ అందచేయకపోడం, నందనంలాంటి ప్రాజెక్ట్ ఎక్కడ వేసిన గొంగడి అక్కడె అన్నట్లు ఉన్నది. గ్రామాల్లో వృత్తిదారులకు ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నవి. పావల వడ్డిలాంటి రుణాలు గీత సహకార సొసైటీలకు అందించవలసిన అవసరం ఉంది. కల్లును ఆధునీకరించుటకు నిపుణుల కమిటీ వేయాలి. మారుతున్న పరిస్థితుల్లో గీత వృత్తిదారుల సంక్షేమాన్ని పట్టించుకోవలసిన అవసరం ప్రజా ప్రభుత్వాలపైన ఎంతైన ఉంది.

అధ్యయనానికి ఉపయోగపడుతుంది

గీత వృత్తి ప్రస్తుతం అశాస్త్రీయంగా ఉంది. ప్రధానంగా వృత్తి పరికారాలు అయిన మోకు, గుజి, ముస్తాదులో మార్పు జరగాలి. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నాటి రాజరిక వ్యవస్థ నుండి నేటి ప్రజాస్వామ్యం వ్యవస్థలో కూడ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

గీత వృత్తిలో మరణాల లెక్కలు వణాలకే తెలుసు
ఈ పాలకులకేమి తెలుసు
మీరు ఇచ్చె ఎక్స్‌గ్రేషీయ చిల్లర
మా శవాలపై ఎన్నాళ్లు

మా శవాలు గుట్టలుగా పేరుకపోయి? వణాలు ప్రశ్నిస్తున్నాయి.

గీత వృత్తిలో మరణాలపై అంబాల నారాయణగౌడ్ రాస్తున్న ఈ పుస్తకం వృత్తిలో మరణాలపై వస్తున్న మొదటి పుస్తకం. ఈ పుస్తకం మరణాలపై అధ్యయనానికి ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో నారయణగౌడ్ మేడారం సమ్మక్క సారలమ్మ చరిత్ర, గౌడ్ అస్థిత్వం పుస్తకాలను రచించడం, సురాపానం కల్లుగీత డ్యాకుమెంట్ చిత్రాన్ని తీయడం జరిగింది. స్వతాహోగా ఉద్యమాకారుడైన నారాయణగౌడ్ ప్రస్తుతం గీత వృత్తిలో మరణాలు ఎన్నాళ్లు? అనే పుస్తకాన్ని తీసుకరావడం ఎంతో అభినందనీయం.

ఈ పుస్తకం ప్రభుత్వానికి, ఉద్యమాలకు దిక్షిసూచి అవుతుందని ఆశిస్తున్నాను.

అయిలి వెంకన్నగౌడ్

రాష్ట్ర అధ్యక్షులు కల్లుగీత వృత్తిదారుల సంఘం

బడుగు జీవుల మరణ మృదంగం

మనకు ఇంతకాలం చేనేత కార్మికులు రైతులు ఆత్మహత్యలు మాత్రమే తెలుసు వీల్లేకాకుండా రాష్ట్రంలోని గీత కార్మికులు కూడా వేలాదిగా మృత్యువాత పడుతున్నారన్న సంగతి రచయిత కల్లు గీత ఉద్యమ కారుడు అంబాల నారాయణ వెలుగులేకి తెచ్చేంతవరకు భాహ్య ప్రపంచానికి గీత కార్మికుల మరణాల సంగతి అడపా దడపా తప్ప ఇంత మొత్తంలో ప్రాణ నష్టం జరుగుతుందన్న నిజం మనకు తెలియదు, ఇదో దురదుష్టకరమైన పరిణామము. ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాల పట్ల మనపాలకుల చిత్తశుద్ధికి కొలమాణం.

వాస్తవానికి గీత వృత్తి నేడు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది. అనాదిగా చెట్లనే నమ్ముకున్న గీత కార్మికులు నేడు వీదినపడే పరిస్థితి దాపురించింది. ఎక్సైజ్ విదానాలపేరిట గీత వృత్తిపై ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ త్రీవమైన ఆంక్షలను విదిస్తుంది. హైదరాబాదు లాంటి మహా నగరంలో కల్లుపై ప్రభుత్వం కత్తిపట్టి మరీ గొంతు కోసింది. గీత కార్మికుల సమస్యలపై చెప్పుకోదగ్గ ఉద్యమాలు రూపు దాల్చుకోకపోవటం ప్రత్యక్ష పరిష్థితులకు కారణమన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. గౌడ్‌ల సమస్యలపై లోతైన అవగాహన మరియు అద్యయనం కలిగిన అంబాల నారాయణ గౌడ్ తాను ప్రజలనుండి నేర్చుకున్న జ్ఞానాన్ని ప్రజలను సమీకరించుకోవడం ద్వారా బలమైన గౌడ ఉద్యమాన్ని నిర్మించి భవిష్యత్తు గౌడ ఉద్యమానికి నాయకత్వం వహించాలని మనసారా కోరుకుంటున్నాను. లేకపోతే గౌడ్‌ల మరణాలు ఇంకెంతకాళమైనా కొనసాగుతూనే ఉంటాయి.

దొమ్మాట వెంకటేష్
జర్నలిష్ట్

మంచి పుస్తకం

సైన్స్ అభివృద్ధి అయిన ఈ కాలంలో కూడ కల్లుగీత వృత్తిచేస్తున్నవారికి మరణాల బాధ తప్పడంలేదు. ఎన్నో కోట్లరూపాయలు బడ్జెట్‌లు విడుదల చేసి ప్రతి అంశముమీద శాస్త్రీమైన పరిశోధనలు చేయిస్తున్న ప్రభుత్వాలు కనీసం ప్రక్కరాష్ట్రాల మాదిరిగా మన కార్మికుల కొరకు కుటీరపరిశ్రమలుగా కల్లు పరిశ్రమలను మలచకపోవటం శోచనీయం, కల్లుగీత ఉద్యమంలో నిర్విరామ కృషి చేస్తు "గీతవృత్తిలో మరణాలు" ఇంకేన్నాళ్లు అని నిలదీస్తున్న మన అంబాల నారాయణగౌడ్ శ్లాఘనీయుడు. ఇప్పటికైన ఈ విషయంపై ప్రభుత్వాలు, నాయకులు మరణాలను ఆపే దిశగా ఆలోచిస్తారని ఆశిద్దాం.

చింతల వజ్రంగౌడ్
గౌడవాణి–ఎడిటర్

గీత వృత్తిలో మరణాలను సామాజిక సమస్యగా గుర్తించాలి

నేను ఈ పుస్తకాన్ని రాసే సమయానికి రాష్ట్రంలో దాదాపు ఆరువేలమంది కల్లు గీతపనివారు చెట్లపైనుండి పడి మరణించడం, శాశ్వత వికలాంగులు కావడం జరిగింది. ఇది మామూలుగా సంవత్సరానికి 1000 మంది చొప్పున పడినట్లు ప్రాథమిక అంచన (2001 నుండి 2008 ఫిబ్రవరి) వరకు) దీన్నిబట్టి సమస్య తీవ్రత ఎంత ఉందో అట్టె అర్ధమవుతుంది. దాదాపుగా ఇలాంటి ప్రమాదాలు భారతదేశంలోగాని ప్రపంచములో ఏ వృత్తి పనిలోగాని ఎక్కడ జరగవు అనేది వాస్తవం. మామూలుగా, పరిశ్రమల్లో పనిచేసేవారు అనారోగ్యానికి లోనై టి.బి, క్యాన్సర్, ఇతర అనారోగ్యాలకు గురి అవడం అరుదు, ఇక రైతులు అయితే పాముకాటుకు, కరెంట్ షాకు బావిలో ప్రమాద వసాత్తు పడటం జరుగుతుంది. కల్లు గీత వృత్తి దారుల మరణాలను గమనించినపుడు ఎంతో ఆరోగ్యంగా ఉండి భూమినుండి ఆకాశం వరకు ఎలాంటి ఆదారంలేకుండ, కేవలం మోకు ముస్తాదుతో పాకి కల్లుతీసే పనిలో ప్రమాదాలు సంభవించి మరణించడం ఎంతో ఆలోచించవలసిన విషయం. ఇక్కడ నేను చెప్పవలసిన విషయం ఏమిటి అంటే మానవ పరిణామ క్రమంలో ఎన్నో మార్పులు జరిగినవి. మానవుడు దశల వారిగా పరిణామ క్రమంలో మార్పు చెందాడు. పచ్చి మాంసంనుండి ఉడికించి తినడం, దిగంబరం నుండి, వస్త్రములు ధరించడం, వేటాడటం నుండి వ్యవసాయం చేయడం, నడవడం నుండి విమానంలో వెళ్లడం అక్షరాలు కనిపెట్టి రాయడం నుండి కంప్యూటర్ రావడం, ఇంటర్‌నెట్‌లో మాట్లాడం జరిగింది. దానితో పాటు యాంత్రీకరణలో అనేక రకాల టెక్నాలజీ వచ్చింది. మామూలుగా బొగ్గు బండి రైలు నుండి మెట్రోరైలు, ఎలక్ట్రానిక్ రైలు వరకు వచ్చాయి. దానితోపాటు వ్యవసాయ రంగంలో బావులనుండి బోర్లు, వరికోత మిషన్లు, ఇరిగేషన్ విదానంలో ఆదునిక

వృత్తిలో టెక్నాలజీ రావాలి

కల్లుగీతవృత్తిలో టెక్నాలజీ రావలసిన అవసరం ప్రస్తుతం ఎంతైన ఉంది. ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో మార్పు అనివార్యం అయింది. ఆధునికత లేనిదే గీతవృత్తి కొనసాగె పరిస్థితి రానున్న రోజుల్లో కష్టతరమే. దానికి ప్రత్యేక కారణాలు వృత్తిలో ప్రమాదాలు ఎక్కువగా జరగడం, వృత్తిపై ప్రస్తుత కొత్త జనరేషన్ ఆశక్తి చూపకపోవడం, దానితో పాటు ఆధునిక పానియాల వాడకం పెరిగింది. ప్రజల అభిరుచుల్లో మార్పు వచ్చింది. బహుళజాతి పానియాల మార్కెట్ మాయాజాలం బారతదేశంలో కోట్ల రూపాయల ప్రచార యాడ్స్‌తో అందమైన రంగు సీసాల్లో రంగు నీళ్లను తాపించడంలో విజయం సాధించారు. భారతదేశం నుండి వేలకోట్ల రూపాయల ఆదాయాన్ని వారు దోచుకొని వెలుతున్నారు. వాటిని ఎదురుకొని కల్లుగీత వృత్తిని తాటి, ఈత కొబ్బరి, కర్జూర సంపదను ఇక్కడి ప్రభుత్వాలు, యంత్రీకరణ ద్వారా నిలువచేసి ప్రపంచ స్థాయి మార్కెట్ చేయవచ్చు. కాని ప్రభుత్వాలు ఆపని చేయడంలేదు. కనీసం వృత్తిదారుల సంక్షేమానికి ఎలాంటి రుణ సదుపాయం లేదు. ఒకవైపు వేలకోట్ల రూపాయలు వ్యవసాయ, పారిశ్రామిక, ఐటి కంపెనీలకు కేటాయిస్తున్న ప్రభుత్వాలు కోట్లాదిమంది ఆదారపడిన గ్రామీణ వృత్తుల కులాలకు కేటాయించడంలేదు. ఆవైపు ఎడ వ చేతితో కాకిని కొట్టిన పాపాన పోలేదు. అన్న పరిస్థితి దాపురించింది.

ప్రభుత్వాలు స్పందించాలి. కల్లును నిలువచేసి ఆధునిక పద్ధతుల్లో అంతర్ జాతీయ వ్యాపారం చేయవచ్చు. దానికి ఆధునిక పద్ధతుల్లో ప్రతి గ్రామానికి 10 ఎకరాల స్థలం కేటాయించి హైబ్రీడ్ విత్తనాలు పంచి దానిద్వారా పుష్కలంగా కల్లు తీయవచ్చు. పాలడైరీల్లా ప్రతి సొసైటి వద్ద కొని ఆధునిక పద్ధతుల్లో మార్కెట్ కల్పించవచ్చు. అందుకు తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటే రానున్న రోజుల్లో కల్లుగీతకు పుష్కలమైన భవిష్యత్తు ఉంటుంది. అందుకు ప్రజా ప్రభుత్వాలు చొరవ చూపాలి.

గీత సంఘాలు, మరణాలపై ప్రశ్నించకపోవడంవల్ల

రాష్ట్రంలో గౌడులను అనేక రాజకీయ పార్టీలు ఈ అరవై సంవత్సరాల కాలం ఎంత ఉపయోగించుకోవాలో అంత ఉపయోగించుకున్నవి. రాజకీయ చైతన్యం పుష్కలంగా ఉన్న కల్లుగీత వృత్తిదారులను అటు రాజకీయంగా ఇటు వృత్తిపరంగా ఎదగనీయకుండ ఈ అరవై సంవత్సరాలు కూరలో కరువేపాకుల వాడుకున్నాయి. ప్రదానంగా ఉద్యమ పార్టీలు గౌడుల రాజకీయ శక్తి, సామర్థ్యాలను మానసిక శ్రమను ఓటుబ్యాంక్‌ను ఎంతో ఉపయోగించుకున్నవి. ఈ పార్టీల వల్ల ఎంతో రాజకీయంగా వృత్తిపరంగా తీవ్రంగా నష్టపోయారు. పార్టీ నిర్మాణాలకు గౌడులు ఎంతో చైతన్యంతో ముందు ఉన్న వారికి తగిన ప్రాదాన్యత ఇవ్వకపోవడంవల్ల ఈ పార్టీలతో నష్టం ఎక్కువగా జరిగింది. దానితోపాటు వృత్తిలో మరణాలపై ఆర్థిక పోరాటాలే చేసాయి తప్ప ఏనాడైన ఈ సమస్య గురించి పార్టీలో, గీతవృత్తిలో మరణాలపై ప్రశ్నించిన పాపనపోలేదు. ఎన్నో సమస్యలపై ఎనాలసిస్ చేసి ఉద్యమాలు నిర్మించే ఈ పార్టీ అనుబంద సంస్థలు వేలాదిమంది వృత్తిలో మరణించిన శవాలు గుట్టలుగా పేరుకుపోయిన వాటి గురించి ఆలోచించి సమస్యకు పరిష్కారం చూపడంలో పార్టీ అది నాయకత్వం పట్టించుకుపోకపోవడం గీతవృత్తిదారులపైన ఉన్న చిన్న చూపుకు కారణం. అగ్రకుల నాయకత్వం అదినాయకులు సమస్యలను పట్టించుకోకపోవడమే ప్రధాన కారణం.

సామాజిక పరిస్థితులు

కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లు, గీతవృత్తిలో జరుగుతున్న మరణాలకు ఎన్నో కనిపించని కారణాలు ఈరోజు చర్చకు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వృత్తిలో మరణాలకు ఈ మధ్యకాలంలో ఎక్కువ పెరిగి పోయాయి. వాటి వెనుక గల కారణాలు ఏవో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ప్రదానంగా 1990 నుండి 2008 సంవత్సరాల నుండి గీతవృత్తి సంక్షోభంలో నెట్టబడింది. వృత్తిపైన ప్రభుత్వంలో నిర్లక్ష్యం, విదేశీ పానీయాల ప్రబావం పెరిగింది. సీతల పానీయాలు, మద్యం, గుడంబా, బెల్ట్ షాపులు, చీప్‌లిక్కర్ గ్రామంలో ప్రవేశించి మామూలుగా పెళ్లిలకు, పండుగలకు గ్రామాల్లో కల్లును తీసుకుపోయే సంస్కృతి మెల్లమెల్లగా తగ్గింది. విదేశీ మద్యం మోజు, రంగునీళ్ల శీతల పానీయాలపైన ఆకర్షణ, తక్కువ దరలో చీపులిక్కర్ అమ్మకాలు పెరగడం గ్రామ గ్రామానికి రెండు మూడు బెల్ట్‌షాపులు, రావడం కుల్లాగా లిక్కర్ అమ్మడం ఏరులై పారుతున్న నాటుసారా (గుడంబా) కల్లుగీత వృత్తిని సంక్షోభంలోకి తీసుకురావడం, కల్లును ఒక సామాజిక అంటరాని పానీయంగా నెట్టివేయడం జరిగింది. లక్షలాది గీత వృత్తిదారులకు ఒక విదమైన నిరాస నిస్పృహ ఆవరించాయి. మన పరిస్థితి ఏమిటన్న అనేక ప్రశ్నలు మెదడును వలిచాయి, దానితో పాటు కల్లు అమ్మకాలు పూర్తిగా పడిపోవడం, గీసిన కల్లు అమ్మకపోవడం, ఆదునీకరణ పేరిట కూల్‌డ్రింక్స్, మద్యంకు కోట్ల రూపాయల ప్రచారం చేస్తున్న ప్రభుత్వలను గమనిస్తూనే ఉన్నాడు గౌడు. తనకు తానే వృత్తి చేయడం ఇక సాద్యం కాదు అని నిర్ణయించుకున్నాడు. దానితో పాటు కొత్తగా వృత్తి చేయువారు ఎవరు ముందుకు రాకపోవడం, దానితో పాటు వృత్తిలో అదనపు పన్నుల బారం, చెట్ల హక్కుదారులు చెట్లకు ఎక్కువ మొత్తం పన్ను ఆశించడం, దానితోపాటు వరసగా 1990 ముందునుండి 2004 వరకు తీవ్రమైన కరువు ప్రజల వద్ద డబ్బు లేకపోవడం, ఒకవేల ఉన్న ఆధునిక పానీయాలకు వెచ్చించడం, తీవ్రమైన కరువు వల్ల చెట్లు మొగిళ్లు కూలిపోవడం, కరువు వల్ల

చెట్లకు కల్లు పారకపోవడం, గీసిన కల్లు అమ్ముడు పోకపోవడం గౌడులను వేదించాయి. గ్రామప్రాంతంలో కరువువల్ల ఎన్నో సామాజిక పరిస్థితులు ఉత్పన్నమైనవి. అయితే గ్రామాల్లో వృత్తి చేసుకొని ఇతర సామాజిక రాజకీయాల్లో చురుగ్గా ఉండే గౌడులను చూసి ఇతర అగ్రకులు జీర్ణించుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. మా పొలం చెట్లు ఎక్కి కల్లుగీసుకొని బ్రతికే గౌండ్లాడు మామీదే పోటి రావడం ఏంటి అని కక్ష కట్టి, చెట్ల గెలలు నరికివేయడం, చేతబడుల రూపంలో బయటపెట్టడం చెట్లు ఎక్కనివ్వకపోవడం గ్రామాల్లో పెరిగిపోయినవి. గ్రామాల్లో వస్తున్న సామాజిక చైతన్యంను అడ్డుకోవడానికి వృత్తిని ఇరకాటంలో పెట్టడం జరిగింది. దానితోపాటు వస్తు వినియోగంలో ప్రజల అభిరుచుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రపంచీకరణ , ఆధునీకరణ, ప్రభావం అందమైన సీసాలో విషం ప్రజలకు తాగించడం అలవాటు చేసాయి, దానితో సాంప్రదాయ దేశీయ పానీయాలపైన మోజు తగ్గింది. దానితో కల్లు అమ్మకాలు పడిపోయినవి. కల్లు అమ్మకాలు పడిపోవడం వల్ల వృత్తిలో ఆదాయం తగ్గడ ం, గ్రామంలో వస్తున్న సామాజిక మార్పులు, ఆధునిక పానీయాల అలవాటు పెరగడం మొదలగు కారణాలవల్ల వృత్తిదారుల్లో అబద్రత పెరిగింది. ఆహారలోపం, నరాల బలహీనత, అప్పులు, అనారోగ్యం, ప్రకృతి వైపరీత్యాలు, మూడనమ్మకాలు, వాతావరణ మార్పులు ఎన్నో కావడం వృత్తిలో మరణాలకు మూలంగా మారుతున్నవి.

భూమి, హైబ్రీడ్ విత్తనాలు పంచకపోవడంవల్ల

వృత్తిలో మరణాలను గుర్తించకపోవడం, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం. 2001 నుండి 2008 వరకు దాదాపు ఆరువేలు వృత్తిలో మరణాలు, ప్రమాదాలు జరిగితే ఈ అరవై సంవత్సరాల కాలంలో ఎన్నివేలమంది వృత్తిలో మరణించి ఉంటారో, ఎన్ని కుటుంబాలు అనాదలై ఉంటాయి, ఎన్నికుటుంబాలు సంక్షోబంలో గురైనవి. ఎన్ని కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందికి గురైనవి, ఎన్ని కుటుంబాలు

దారిద్ర్యానికి, సామాజిక వివక్షలకు అందోలనకు అంతరాని తనానికి గురైనవో ఈ సమస్య లన్నిటిని ప్రజాప్రభుత్వాలు గుర్తించితే ఈ సమస్య వచ్చేదికాదు. అయితే ప్రభుత్వాలు వృత్తిలో మరణాలను ఇప్పటికి గుర్తించిన పాపాన పోలేదు. ఎందుకంటే ఇప్పటికైన గీత వృత్తిదారుల క్షేమాన్ని గుర్తించి, గ్రామానికి కనీసం 5 ఎకరాల భూమి, చెట్ల పెంపకానికి హైబ్రిడ్ తాటి, ఈత, కర్జూర మొక్కల పెంపకం చేపట్టక పోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం తప్ప మరొకటి కాదు.

వృత్తిలో మరణాలను ఆర్థిక కోణాలతో ముడిపెట్టడం

రాజు సరైన నిర్ణయం తీసుకోకపోతే సైన్యం మరణం తప్పదు అన్నట్లు గీతవృత్తిలో మరణాలు ఈరోజు గుట్టలుగా పేరుకుపోవడానికి సమస్యను వెతకాలి స్వతంత్ర నాయకత్వం బలంగా ఉన్న, వారిని గైడ్ చేసే రాజకీయ పార్టీలు ఉద్యమ సంఘాలను స్వేచ్ఛగా ఆలోచించనీయకపోవడం, ఒక మూసలో వీటిల మెదలమని ఆదేశించడం వల్ల ఈ అరవై సంవత్సరాల స్వతంత్ర వనిలో వేలాది మంది గీతవృత్తిదారులు మరణశాసనంపై బలైపోయారు. ప్రదానంగా గీతవృత్తిలో మరణాలను ఆర్థిక అంశంలో ముడిపెట్టి చూడడం, ఎంతో చారిత్రక తప్పిదంగా బావించవచ్చు. ఈ యొక్క పరిణామంవల్ల ఎన్నో అనర్థలు గీతవృత్తిని బందిగా మార్చినవి. ఈ విషయంపై లోతుగా వెలితే ఎన్నో విషయాలను గమనించవచ్చు. పార్టీలకు అనుబందంగా ఉన్న కల్లుగీత సంఘాలు.. వృత్తిలో మరణాలపై ఆర్థిక పోరాటాలు చేయడంవల్ల అంతకు మించి ఆలోచించే అవసరం లేకుండ పోయింది. ప్రభుత్వాలు కూడ అంతవరకే ఎక్స్‌గ్రేషియో ఇవ్వడంతో చేతులు దులుపుకుంది. పార్టీలకు అనుబందంగా ఉన్న కల్లుగీత సంఘాలు పార్టీలు నిర్మాణానికి ఉపయోగపడినవి వృత్తిలో సమస్యలపై ఎనాలసిస్ చేయకపోవడం, ఒకవేల చేసిన పార్టీ నిర్మాణాలకు అడ్డుగా ఉండటంవల్ల వాటిని ఆచరణలో పెట్టకపోవడం

జరిగింది. వృత్తిలో మారణాలపై ఆర్థిక పోరాటాలకే పరిమితం అవడంవల్ల అంతకు మించి నిర్ణయాలు తీసుకోలేక పోయాయి. ప్రభుత్వాలపైన ఆర్థిక పోరాటాల కంటే, మరణాల నివారణకోసం పోరాటాలు ఈ అరవై సంవత్సరాలు చేసి ఉంటే వృత్తి పరిస్థితి ఈ రోజు మరో విధంగా ఉండేది. మరణాలపై ప్రశ్నించి దాని నివారణకు డిమాండ్స్ ఈ విధంగా చేసి ఉంటే ఎంతో మార్పు ఉండేది అది ప్రదానంగా ప్రతి గ్రామానికి 10 ఎకరాల పొలం హైబ్రీడ్ విత్తనాల సీడ్స్ ప్రభుత్వం సప్లయ్ చేయడం, వాటి సంరక్షణకు ఆర్థిక సహాయం, ప్లాంటేషన్ విదానంలో చెట్ల పెంపకం, చెట్లనుండి కల్లు గీయడానికి ఆధునిక యంత్రాలను ఇప్పించమని అడగడం కల్లును, కల్లుగీత వృత్తిని ఆధునీకరించమని అడగకపోవడం కేవలం వృత్తిలో మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియో అడగడంవల్ల అసలు విషయం తెరమీదికి రాకుండ పోయినవి. అయితే దాని గురించి లోతైన చర్చ పార్టీలకు అనుబంధంగా ఉన్న కల్లుగీత సంఘాలు పెట్టవలసిన అవసరం ఉంది. కొన్ని ఉద్యమ సంఘాలు గౌడులను, వారి మేదస్సును, వారిశ్రమను పార్టీల జెండలు మోయడానికి 60 సంవత్సరాలు ఎంతో ఉపయోగించుకోవాలో అంతగా ఉపయోగించుకున్నవి. గౌడ్ల ఓట్లతో, రాజకీయ చైతన్యనికి ఎంతో రాజకీయ నిర్మాణం చేసుకున్నవి. ఈరోజు వస్తున్న ఆధునీకరణ, వస్తు వినియోగంలో ప్రజల్లో వస్తున్న మార్పు, టెక్నాలజీ, మొదలగు ఎన్నో సమస్యలు గౌడును వెంటాడుతున్నాయి, దానితో పాటు ప్రభుత్వ కక్ష సాదింపు వృత్తిపైన ఉక్కుపాదం మోపుతున్నాయి. ఈ సమయంలో ఉద్యమ పార్టీలు, వాటికి అనుబందంగా ఉన్న సంఘాలు, స్వతంత్ర కల్లుగీత సంఘాలు వృత్తిలో మరణాలపై ఆర్థిక పోరాటాలకంటే వృత్తిలో మరణాలపై పోరాటాలు చేయవలసిన అవసరం ఉంది. దానితో వృత్తిలో ఉన్న ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

అబద్రత

మనుషుల్లో వేగం పెరిగింది. ప్రపంచీకరణ నూతన ఆర్థిక విదానాలు, వస్తు వినియోగంలో ప్రజల అభిరుచుల్లో మార్పు ఆదునీకరణ, సమస్యలు, గ్రామీణ వృత్తి కులలను విచ్చిన్నం చేస్తున్నాయి. ప్రపంచీకరణ, నూతన ఆర్థిక విదానాలు ప్రస్తుత సమాజంలో అవసరం లేదని అనలేం, దానికి పోటీగా గ్రామీణ వృత్తి కులాలు, పోటీ పడలేక పోతున్నవి, పాలకులు గ్రామీణ వృత్తి కులాల సంక్షేమాన్ని మరిచి పోయారు. కనీసం ఎడమ చేతి సహకారం కూడ లేకుండ పోయింది. ఓ వైపు దనవంతులు మరి దనవంతులుగా పేదవాడు మరి పేదవాడుగా మారడం జరుగుతుంది. మనదేశంలో వ్యవసాయం తరువాతి స్థానం గ్రామీణ వృత్తి కులాలకే, ఇక్కడ వ్యవసాయానికి ఇచ్చిన ప్రాదాన్యత పాలకులు గ్రామీణ వృత్తి కులాల సంక్షేమానికి ఇవ్వడంలేదు. ప్రపంచీకరణలో ఈదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువును, ఏదేశంలోనైన మార్కెట్ సౌకర్యం చేయవచ్చు. అందుకు గ్రామీణ వృత్తి కులాలను ఆదునీకరించాలి. ఆ పనిని ఈ ప్రభుత్వాలు చేయడం లేదు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో చేనేత, స్వర్ణ, గీత, వడ్రంగి, ఇతర వృత్తి కులాల పనివారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తరతరాలుగా గ్రామీణ కులవృత్తులను నమ్ముకొని, వేరే ఎలాంటి ఆదరణ లేకపోవడం, ఆదాయవనరులు తగ్గడం, ఉత్పత్తి చేసిన వస్తువులు అమ్ముడు పోకపోవడంవల్ల కుటుంబాలను పోషించలేక పోవడం, పెల్లికెదిగిన అమ్మాయిల పెల్లీలు చేయలేకపోవడం, చేసిన అప్పు తీర్చలేక పోవడం వల్ల, ప్రత్యామ్నాయ్య మార్గం లేక ఆర్థిక అబద్రతలో ఆత్మహత్యలు, వృత్తిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కల్లుగీత వృత్తిలో 2001 నుండి 2008 సంవత్సరంలోనే దాదాపు ఆరువేల మంది వృత్తిలో చనిపోవడం, శాశ్వత వికలాంగులు కావడం జరిగింది. దీన్నిబట్టి విషయం ఎంతగోరమో అర్దమవుతుంది. సమాజంలో ఆర్థిక అసమానతల్లో చాలవరకు ఈ మద్య కాలంలో తేడాలు వచ్చినవి. ఇక్కడ ఒక్క విషయం ఏమిటి అంటే వృత్తిని నమ్ముకొని వేరే ప్రత్యామ్నాయ్య

మార్గంలేని వృత్తిదారులు ఆ వచ్చిన ఆదాయంతో బ్రతకడంవల్ల వారు అక్కడే ఉండిపోయారు. అదే ఆర్థికంగా ఉండిన వ్యవసాయం ఉండి అదే వర్గంలోని ఇతరులు వేరే వ్యాపారానికి వెళ్లడం వల్ల వారి జీవన విధానంలో, ఆదాయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. వారి ఆర్థిక పరిస్థితి మెరుగ్గ మారింది. వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నా వృత్తిదారుడు ఎలాంటి ఆర్థిక ఎదుగుదల లేక అక్కడే ఉన్నాడు. ఈ సమయంలో ఒక కులంలో వృత్తి చేస్తున్న ఇతర వ్యాపారాలు చేస్తున్నవారు వ్యక్తుల్లో, జీవన విదానంలో, విద్యా, ఆర్థిక సామాజిక పరిస్థితిల్లో తేడాలు, చాలావరకు పెరిగిపోయినవి. ఈ సందర్భంగా ఒక వృత్తిదారుడి కొడుకు పదవ తరగతి పాస్ అయి పై చదువు చదవాలంటే చదివించలేని పరిస్థితి వచ్చింది. ఒక అమ్మాయికి వయసు వచ్చిన పెళ్లి చేయలేని పరిస్థితి అదే ఆర్థికంగా ఉన్న వ్యక్తలు తమ పిల్లలను, మంచి చదువు చదివించడం, కట్నకానుకలు ఇచ్చి పెళ్లి చేయడం జరుగుతుంది. ఈ సమయంలో సగటు వృత్తిదారుడు సమాజంలో గౌరవంగా జీవించలేక, ఒకవేల పోటి పడి అప్పులు చేసి పెళ్లిలు చేసిన, చదివించిన, తీసుకున్న అప్పులు తీరక, వడ్డీలు పెరిగి అప్పులతో ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది. వృత్తిలో ప్రమాదాలు కూడ ఎక్కువగా ఇలాగే జరుగుతున్నవి. ఈ మద్యకాలంలో అప్పుల బాదతో స్వర్ణకారులు, చేనేత వృత్తిదారులు, వడ్రంగి పనివారు, గీతవృత్తిదారులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకోవడం జరగడం అరుదుగా పేపర్లు చూస్తేనే ఉన్నాం. వాటన్నిటికి పరిష్కారం ఆలోచించవలసిన అవసరం ఉంది. గ్రామీణ వృత్తిదారుల జీవన విదానంపైన సమగ్ర సర్వే జరిపి వారి జీవన విదానంపైన అద్యయనం చేయాలి. వారికి రుణ సదుపాయం, ప్రత్యామ్నాయ వృత్తి ఉపాది, ఆధునిక పద్దతుల్లో వృత్తి దారులకు శిక్షణ, గ్రామీణ వృత్తిదారుల కుటుంబాలకు, ఆధునిక పనిముట్ల పంపిణీ చేయడం, ప్రతి జిల్లాలో డివిజన్‌కో బి.సి హాస్టల్, విద్యార్థులకు ఉచిత విద్యా, రెసిడెన్సీ సౌకర్యం, వృత్తిదారుని కుటుంబానికి పెళ్లికి లక్షరూపాయల ఆర్థిక సహాయం, వృత్తిదారుల కుటుంబాలకు పావల వడ్డి రుణాలు, పెన్షన్ మొదలగునవి ఏర్పాటు చేయవలసిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. సమాజంలో వ్యక్తుల మద్య

పెరిగిపోతున్న ఆర్థిక, సామాజిక, అసమానతలను ప్రభుత్వాలే రూపుమాపాలి. అందుకు ప్రజా ప్రభుత్వాలు చిత్త సుద్ధి వహించి గ్రామీణ వృత్తిదారులను ఆదుకోవాలి.

మూఢనమ్మకాలు

సామాజికపరమైన రుగ్మతలవల్ల వృత్తిలో ప్రమాదాలు జరగడ ం అరుదుగా జరుగుతుంది. గ్రామాల్లో అరుదుగా చేతబడుల రూపన చెట్ల వద్ద పసుపు, కుంకుమ, నిమ్మకాయలు కోయడం, మంత్రగాల్ల రూపన గీతవృత్తిదారులను బయపెట్టడం వల్ల, మానసికంగా కృంగిపోయి వృత్తిలో ఏకాగ్రత కోల్పోవడం ఏదో ప్రమాదం జరుగుతుందని ఆలోచించడం వల్ల వృత్తిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అయితే ఈ విధంగా జరగడానికి కారణాలు పెత్తందార్ల మాటల వినకపోవడం, అడిగినంత కల్లు పోయకపోవడం వల్ల రాజకీయాల్లో గీతవృత్తిదారులు అగ్ర వర్గాలకు పోటి రావడంవల్ల పెత్తందార్లను రాజకీయాల్లో ఓడించడం వల్ల దానితో పాటు గౌడకులంలో ఒకరిపై ఒకరికి ద్వేషాలు అసూయ, పగ ప్రతికారాలవల్ల ఒకరిపై ఒకరు మంత్రాల రూపంలో, బానామతుల రూపంలో బయపెట్టించుకోవడం జరుగుతుంది. ఈ సమయంలో బలహీనమైన మనుషులు అతిగా ఆలోచించడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి.

అతిపొడవైన చెట్లు ఎక్కడంవల్ల

ఆకాశమంత చెట్లు ఎక్కడం అక్కడ ఎలాంటి ఆదరణ లేకపోవడం ఎండలు ఎక్కువ కొట్టడం, నరాల బలహీనత, ఎండ గాలి, దుమారం రావడంవల్ల పొడవైన చెట్లపైనుండి పడటం ఎక్కువగా జరుగుతుంది. పెద్ద చెట్లు ఎక్కె సమయంలో గుజి తెగడం, మోకు కాళ్ళ గుజి ఊడిపోవడం, పైన పాము తేళ్లు కరవడం, తాడుపైన తలక్రిందులు కావడం, బి.పి. రావడం, కాలుపట్టు తప్పడం వల్ల,

వణుకురావడం జరుగుతుంది. బయం రావడంవల్ల కాలుపట్టు ఇవ్వకపడి పోవడం, పెద్ద చెట్లు ఎక్కువగా లంక్క కురువడం (తాటి బంక) మంచు కురవడంవల్ల పొడువైన చెట్లు ఎక్కువగా ఊగడం వల్ల మొదలగు కారణాలవల్ల గీతవృత్తిలో మరణాలు ఎక్కువగా జరుగుతుంటాయి.

మానవ హక్కుల సంఘం గుర్తించాలి

రాష్ట్రంలో కల్లుగీత వృత్తిదారుల మరణాలను మానవ హక్కుల సంఘం గుర్తించవలసిన అవసరం ప్రస్తుతం ఎంతైన ఉంది. రాష్ట్రంలో చేనేత, రైతుల మరణాలను గుర్తించి నివారణకు ప్రభుత్వాలకు తగు సూచనలు అందిస్తున్న మానవ హక్కుల సంఘం గీతవృత్తిలో జరుగుతున్న ప్రమాదాలను గుర్తించవలసిన అవసరం ఎంతైన ఉంది. గీత వృత్తిలో ప్రమాదాల వల్ల, బాదిత కుటుంబాలు ఆర్థిక సంక్షోబంలో పడుతున్నవి. భాదిత కుటుంబాల పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోతుంది. పెళ్లికెదిగిన పిల్లల పెళ్లిలు కాక మనోవ్యదలకు గురి అవడం, సామాజిక అంటరానితనానికి లోనవడం, ఆర్థిక సంక్షోభంలో నెట్టబడటం జరుగుతుంది. ఇన్ని సమస్యలతో వేదనకు గురి అవుతున్న గీతవృత్తిదారుల మరణాలను మానవ హక్కుల సంఘాలు గుర్తించాలి. చెట్టుపైనుండి మరణించిన కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియో. వితంతువులకు నెలకు మూడు వేల పెన్షిన్, పిల్లల పెళ్ళిల్లకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పిల్లలకు ప్రభుత్వ ఉచిత విద్య, గృహ సదుపాయం సామాజిక భద్రత. పావల వడ్డీ రుణాలు మొదలైనవి ఇవ్వవలసిన అవసరం ఉన్నదని, ప్రభుత్వంకు తెలియ చెప్పవలసిన అవసరం ఉంది. దానితో పాటు దీర్ఘకాలంగా వృత్తిలో ప్రమాదాలు జరగకుండ ప్రతి గౌడ సొసైటికి 5 నుండి 10 ఎకరాల భూమి చెట్ల పెంపకానికి ఇవ్వడం దానితోపాటు హైబ్రీట్ విత్తనాల పంపిణి, ప్లాంటెషన్ పద్ధతిలో చెట్ల పెంపకం చేపట్టాలని, ప్రభుత్వానికి సూచించవలసిన అవసరం ఉంది. ఇంకా ప్రతి ఆరు నెలలకు హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలి. ఉచిత వైద్యం అందించాలి. 60 సంవత్సరాలు దాటిన వారికి

నెలకు 1500/- పెన్షన్ ఇవ్వాలని, పావల వడ్డీకి రుణాలు, హైబ్రిడ్ విత్తనాల పంపిణీ, సమగ్ర కల్లుగీత చట్టం మొదలైనవి చేపట్టాలని, మానవ హక్కుల సంఘం ప్రభుత్వానికి తగు విధంగా తెలియ చేయవలసిన అవసరం ఉంది.

నందనం ప్రాజెక్ట్ పునఃప్రారంభించాలి

రాష్ట్రంలో 1991 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పిన నందనం ప్రాజెక్టను పునః ప్రారంభించవలసిన అవసరం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పైన ఉంది. ఆనాడు నందనంలో కల్లుతోపాటు ఇతర ఉత్పత్తులను ప్రోత్సహించాలని చేపట్టిన నందనం ప్రాజెక్ట్ నేడు దిక్కు మొక్కు లేకుండ మూతపడి ఉంది. అందులో బై ప్రోడక్టు, కోసం ఏర్పాటు చేసిన మిషన్ సామగ్రి, ఇతర పర్నిచర్ మొత్తం, దొంగల బారినపడి ఆనమాలు లేకుండ దీన స్థితిలో నందనం ప్రాజెక్ట్ ప్రస్తుతం ఉంది. ప్రాజెక్ట్ ఉద్దేషం ఎంతో ఉన్నతమైంది. అయిన ఆచరణలో చిత్తశుద్ధి లేకపోవటంతో నేడు పరిశ్రమ మూత పడింది ఒకవైపు వేలకోట్ల రూపాయలు వ్యవసాయ రంఘానికి కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, గీత వృత్తిదారుల సంక్షేమ, కోసం నందనం ప్రాజెక్ట్ పునః ప్రారంభించాలి. దానితో పాటు జిల్లాకో బై ప్రాడక్ట్ కేంద్రం నెలకొల్పి కల్లుగీత ఉత్పత్తులను ప్రోత్సహించాలి.

గీతవృత్తిలో మరణంకంటే అంగవైకల్యం నరకం

గీత వృత్తిలో మరణంకంటే అంగవైకల్యం నరకం అంటున్నారు. బాధిత కుటుంబాలు. వృత్తిలో ప్రమాదాలకు గురైన వ్యక్తులను కలిసినపుడు ఎక్కువగా నడుములు విరిగిపోవడం. వెన్నుపోస ప్రాక్చర్ కావడం, తోట్లు విరగడం కత్తులు, వృత్తిపరికరాలు. శరీర మర్మ అవయలకు దిగడం, కాళ్లు చేతులు విరగడం. కొందరు సంవత్సరాల తరబడి కోమంలోకి వెళ్లడం, నాడి వ్యవస్థ దెబ్బతినడం, మానసిక జబ్బులు రావడం, గొంతు పడిపోవడం, పక్షపాతం రావడం, డిప్రెషన్ లాంటి

వ్యాదులకు గురి అవడం గమనించడం జరిగింది. వాళ్ళ పరిస్థితి వృత్తిలో మరణాలకంటే అంగవైకల్యం నరకం అంటున్నారు. ప్రమాదంవల్ల నిత్యావసర కాల కృత్యాలు తీర్చుకోలేరు. వెళ్ళి వెళ్ళని కుటుంబాల వల్ల సరైన వైద్యం అందక, ఆదరణ లేక వారి రోదనలు నరకాన్ని తలపిస్తాయి. ఒక్కసారి గీతవృత్తిలో ప్రమాదానికి గురైతే ఇక ఆ వ్యక్తి మళ్లీ వృత్తి చేయడం కష్టం. ఏళ్ళ తరపడి మంచాన పడి అనేక రకాల ఇతర రుగ్మతలకు లోనై నరకాన్ని అనుభవిస్తారు. కొందరు ఈ సందర్భంగా మాట్లాడినపుడు చెట్టుపైనుండి పడి నప్పుడే సచ్చిపోతే బాగుండు అంగవైకల్యం కంటే మరణమే నయం అంటు బోరున విలపించారు.

వృత్తిలో ప్లాంటెషన్ పద్ధతి లేకపోవడం

కల్లుగీత వృత్తిలో అరుదుగా ప్రమాదాలు జరగడానికి మరో బలమైన కారణం, ప్రభుత్వాల నిర్లక్ష్యం. కల్లుగీత సంఘాల బాధ్యతా రాహిత్యం. ఒక సమస్యను ఎత్తి చూపనపుడు, దాని పట్టించుకునేవారు ఉండరు. అదే ఈరోజు వేలాది మంది గీత వృత్తిదారుల మరణాలకు కారణం అవుతుంది. ప్రభుత్వాల సవతి తల్లిప్రేమ, అగ్రకుల కబంద హస్తాల్లో ఉన్న పార్టీ అనుబంద సంఘాలను స్వేచ్ఛగా ఆలోచించనీవడం, ఒకవేల ఎవరైన ఆలోచన చేసిన దానిని సిద్ధాంతాలతో ముడిపెట్టి నోరు మూయించడంవల్ల కల్లుగీతలో ప్రమాదాలు అరుదుగా జరగడానికి ప్రధాన కారణం. ఈ సమస్యను గుర్తించవలసిన బాధ్యత సంఘాలకి నాయకత్వం వహిస్తున్న నాయకులది అవుతుంది. దానిని చర్చకు పెట్టి పరిష్కరించవలసిన బాధ్యత నాయకుడి బుజస్కందాలమీద ఉంటుంది. గీతవృత్తిలో మరణాలను ఇప్పటికైన ఆపవలసిన బాదత్య కల్లుగీత సంఘాలది, ప్రభుత్వాలది. ఇప్పటికైన గీతవృత్తిని అభివృద్ధి పరిచి ఆదునీకరించడం ప్రతి గ్రామానికి 10 ఎకరాల స్థలం కేటాయించి అందులో హైబ్రిడ్ విత్తనాలు, ప్లాంటేషన్ పద్ధతిలో పెంచడం. దానితోపాటు వృత్తిలో ఇప్పటికైన యాంత్రికము రావాలి. కల్లుగీతలో ఉత్పత్తిని

పెంచి, ప్రపంచంలో మొత్తం వ్యాపారం చేయడం దానితో పాటు కల్లుగీత ఉత్పత్తులను ప్రోత్సహించాలి. పురుషులతోపాటు స్త్రీలకు కుటీర పరిశ్రమగా ఉపాధి కల్పించాలి. వృత్తి సంఘాలు ఈ అరవై సంవత్సరాలు వృత్తిలో మరణాలపైన ఆర్థిక పోరాటాలే చేసాయి తప్ప మరణాల నివారణకు సామాజిక ఉద్యమాలు చేస్తే వేలాది కుటుంబాలు మరణానికి గురి అయిఉండెవి కావు. ఇప్పటికైన బలమైన కల్లుగీత ఉద్యమం ద్వారా ప్లాంటేషన్ వృత్తి విధానం తీసుకురావాలి.

హెల్త్ క్యాంప్‌లు నిర్వహించకపోవడం

కల్లుగీతవృత్తి ఎంతో ప్రమాదకరమైన వృత్తి. రోజుకు మూడు పూటల తాటి చెట్లను ఎక్కి దిగాలి. గీసిన కల్లును అమ్మి జీవన మనుగడ కొనసాగించాలి. ఈ సమయంలో గీతవృత్తిదారుడు ఎన్నో ఆటుపోట్లకు శారీరక, మానసిక సంఘర్షణకు గురి అవుతాడు. ఒకవైపు ప్రమాదకర వృత్తి చేయడం పౌష్టిక ఆహారలోపం, అనారోగ్యం మొదలగు అనేక రుగ్మతలు కల్లుగీత వృత్తిదారులను వేదిస్తు ఉంటాయి. ఈ సమయంలో గీత వృత్తిదారుడు తరచుగా ప్రమాదాలకు గురి అవడం జరుగుతుంది. ఈ ప్రమాదాలకు కారణాలు వెతకవలసిన అవసరం అటు ప్రభుత్వంపైన ఎక్సైయిజ్ శాఖపైన ఉంది. అందుకు ప్రతి డివిజన్‌లో ఎక్సైజ్ పరిదిలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటుచేసి తగు విధమైన ఆరోగ్య పరీక్షలు చేసి తగు వైద్య సౌకర్యం కల్పించాలి. వైద్యానికి అయ్యే పూర్తి ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. ఎందుకంటే గీతవృత్తిదారుడు 15 సంవత్సరాలను ఒడి 80 సంవత్సరాలు వృత్తిని నమ్ముకొని జీవిస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న వృత్తిదారులను ఆదుకోవలసిన అవసరం, వైద్యసేవలు అందించవలసిన అవసరం ప్రభుత్వంపై ఉంది.

అనారోగ్యం - పౌష్టికాహార లోపం

కల్లుగీతవృత్తిలో తరచుగా ప్రమాదాలు జరగడానికి మరో ముఖ్యకారణం, ఆరోగ్య పరమైన సమస్యలు ప్రదానంగా కల్లు గీత వృత్తిలో 35 సంవత్సరాలు పైబడిన వారు తరుచుగా ప్రమాదాలు జరగడానికి కొన్ని అనారోగ్య కారణాలు ప్రధాన కారణం. అందులో ప్రదానమైనవి. నరాల బలహీనత, గుండెదడ, నీరసం, ఈ జబ్బులు తరుచుగా 35 సంవత్సరాలు పైబడిన అనేకమంది కల్లుగీత వృత్తిదారులను, ఇంటర్వ్యూ చేసినపుడు వారి మాటల్లో పొడవైన చెట్లు ఎక్కినపుడు కాల్లు చేతులు వనకడం, గుండెదడ రావడం, కల్లు తిరగడం, బయం పెరగడం, కాళ్లు, చేతులు చెమటలు పట్టడం జరుగుతు ఉంటాయని చెబుతున్నారు. కొందరు ఇలాంటి అనారోగ్యంతో వృత్తిని మానివేసి వలస కూలీలుగా హైద్రాబాద్, బొంబాయి లాంటి నగరాలకు వెళ్లడం జరుగుతుందని కొందరు ఇతర కూలీపనులు చేసుకొని జీవిస్తున్నారు. వృత్తిలో 35 సంవత్సరాలు పైబడిన ఇలాంటి అనారోగ్యంతో చాలామంది మధ్యంతరంలోనే వృత్తి మాని వేస్తున్నారు. దీనికి ప్రధానకారణం, పౌష్టిక ఆహారలోపం దీనితోపాటు ఎలాంటి హెల్త్ చెకప్‌లు లేకపోవడం ప్రభుత్వాలు ఈ విషయాలపైన కల్లుగీత వృత్తిదారులకు హెల్త్ క్యాంప్‌లు నిర్వహించి ఆరోగ్య పరిక్షలు చేసి సరైన వైద్య సేవలు అందించాలి. తగువిధమైన మెడిసిన్స్ అందించాలి. వారితోపాటు మధ్యలో వృత్తి చేయలేని వృత్తిదారులకు తగు ఆర్థిక సహాయం చేసి ఇతర ఉపాధి కల్పించడం, నెలకు వెయ్యి నుండి, మూడు వేల రూపాయలకు పెన్షన్ సౌకర్యం కల్పించడం చేపట్టాలి. గ్రామీణ ప్రాంతాలలో ఎందరో గీత వృత్తిదారులు ఈ సమస్యలతో వేదనకు గురి అవుతున్నారు. వారి జీవితాల్లో వెలుగు నింపవలసిన బాద్యత ఈ ప్రభుత్వాలదే.

ఎండ, తుపాన్, వానగాలితో ప్రమాదాలు

ఒక గీతవృత్తిదారుడి భార్య రోజుకు మూడుసార్లు ముత్తయిదవ అని సామెత. ఓ భార్య తన భర్తను యుద్ధానికి పంపె రీతిన కల్లుగీత వృత్తి చేయడానికి పంపెతీరు, వారు పడే మానసిక సంఘర్షణ, ప్రతిక్షణం తమ ఇష్టదైవాన్ని ప్రార్థించే తీరు వర్ణణాతీతం బ్రతుకుపోరులో ఏమాత్రం చెట్టుపై ప్రమాదం జరిగిన ఆ కుటుంబం పరిస్థితి సంక్షోభంలో పడిపోవడం జరుగుతుంది. ఓ కుటుంబంలో ఓ వ్యక్తి మరణిస్తే ఎన్నో ఇబ్బందులు వెంటాడుతాయో ఎంత వేదనకు గురి అవుతుందో ఎంత ఆర్థిక సంక్షోభ ంలో నెట్టబడుతుందో ఎంత మానసిక సంఘర్షణకు గురి అవుతుందో మాటల్లో చెప్పలేని విషయం. పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోతుంది. ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయి, సమాజంలో ఎన్నో అవమానాలు, ఎదిగిన ఆడ పిల్లలు పెళ్లిలు చేయలేక ఎంతో వేదనకు గురి అవుతు ఉంటారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం పరిస్థితి నడి సంద్రంలో పడవలాంటిదే. ఆ కుటుంబం సంక్షోభంలో పడినట్టే, అయితే తరుచుగా ప్రమాదాలకు కారణాలు, గాలి, తుపాను, పిడుగులు పడటం, బ్రతుకు పోరులో వీటిని లెక్కచేయని గీతవృత్తిదారుడు తన జీవనం కోసం తన భార్య బిడ్డలను పోషించడం కోసం మరణాన్ని సైతం లెక్క చేయక ముందుకు వెలుతున్న వారికి మరణం సైతం నీటి బుగ్గలాంటిదే.

చెట్ల యొక్క స్వభావం

వృత్తిలో ప్రమాదాలకు చెట్ల స్వభావం కూడా ప్రధాన కారణం వివిధ కాలాలలో చెట్లు నుండి తీసే కల్లులో మార్పు ఉంటుంది. సీజన్ వారిగా గీసే చెట్లు ల్యాపలు పోతులు, పరుపు, పందు, కర్ర మొదలగు రకాల కల్లును గీతవృత్తిదారులు తీస్తు వుంటారు. ఈ కాలంలో చెట్ల యొక్క స్వభావం వాతావరణ పరిస్థితులవల్ల మారుతు ఉంటుంది.

ల్యాప తాటిచెట్ల స్వభావం : ల్యాప తాటి డిసెంబర్ నుండి జనవరి మధ్యలో కల్లువస్తాయి. ఈ టైమ్‌లో మంచు ఎక్కువగా కురుస్తుంది. దీనివల్ల చెట్లు ఎక్కే సమయంలో కాలు జారి ప్రమాదాలు ఎక్కువగా జరగడం జరుగుతుంది.

పోతులు : పోతు తాడు కల్లు ఎక్కువగా మార్చి ఏప్రిల్ నెలల్లో వస్తుంది, ఈ టైంలో తాటి గెలలు తాటి మట్టల్లో ఉండటంవల్ల వాటిని బయటికి తీయాలి తాటి చెట్టు కమ్మలను, బీడును సాగు చేయాలి. ఈ క్రమంలో పాములు, తేల్లు కుట్టడంవల్ల మరణాలు జరగడం జరుగుతుంది. అదే సమయంలో తాటి చెట్టును సాగుచేయడంలో తాటి చెట్టు నుండి లంకా (బంక) కారుతుంది. దీనివల్ల తాడు ఎక్కె క్రమంలో తాడు పట్టు ఇవ్వకపోవడం, లంక కారడంవల్ల జారడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి.

పరుపుతాడు : పరుపుతాడు కల్లు ఎక్కువగా మే జూన్‌లో ఎక్కువగా వస్తుంది. ఈ సమయంలో ఎండలు ఎక్కువగా ఉంటాయి. ఎండలు కురవడం వల్ల తేనెటీగలు, గుర్రపు కందిరీగలు దాహనికి వస్తాయి. ఈ టైంలో కల్లు గీయడానికి వెళ్లిన గౌడులను ఈగలు కుట్టడంవల్ల ప్రమాదాలు జరుగుతాయి. దానితో పాటు ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బకు తాడులో తేమశాతం తగ్గి కాలు పట్టు ఇవ్వకపోవడంవల్ల ప్రమాదాలు ఎక్కువగా జరగడం జరుగుతుంది.

ఎక్స్‌గ్రేషియో కోసం ఇల్లాలి తపన

మేఘాలను తాకేలా ఉంది చెరువుకట్టపైన రడస్తంభంలాంటి చెట్టు వేసవి ఎండలు ప్రారంభమైనవి. సిద్ధాగౌడ్ చెట్టు చెట్టు తిరుగుతూ కల్లు గీస్తున్నాడు. కల్లుగీతవృత్తిపై ఎనలేని అభిమానం సిద్ధాగౌడ్‌కి సంవత్సరం మొత్తం ముస్తాదు విప్పని సిద్ధాగౌడ్, వృత్తిపై ప్రేమతో వృత్తినే దైవంగా భావించే వాడు ఊరువెళ్ళకుండా, పెళ్ళిళ్ళు, పేరంటాలు అయినా వృత్తి వదిలిపెట్టి వెళ్ళేవాడుకాడు.

నిజానికి సిద్ధాగౌడ్‌కి లోకం పోకడలతో సంబంధంలేదు. రోజు కావడి వేసుకుని వేకువజామునే చెట్టు చెట్టు... అడివంతా కాలినడకన తిరిగేవాడు. పోద్దాల లక్కపడి తాడు రొచ్చుగావున్న కాలుపెడితే జారుతున్న చాలా జాగ్రత్తగా చెట్టుఎక్కి కల్లు తీసుకుని వచ్చేవాడు. పొద్దాల కల్లుకు గ్రామాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. ఈ కల్లు నెలరోజులు తాగితే ఎలాంటి రోగాలైనా నయం అవుతాయని ప్రజలు భావిస్తుంటారు. గ్రామాల్లో పోద్దాలకల్లు సీజన్‌లో ఇష్టంగా వాడికగా చేసుకుని తాగుతారు. సిద్ధాగౌడ్ రాకముందే తాడు దగ్గరికి కల్లు వాడికదారులు వచ్చి కూర్చునేవారు. సిద్ధాగౌడ్ చేతికల్లు అమృతంగా ఉంటుందని అక్కడి ప్రజల నమ్మకం. ఆ రోజు పొద్దాల కల్లు వడిచి లొట్లు కోసుకొని తాడు దగ్గర కూర్చున్న వాడికదారులకు చెప్పాడు. పరుపుతాళ్ళు ఎక్కువగా కల్లు వస్తుంది. ఒక సీసా రెండు సీసాలకు చెట్టు ఎక్కేందుకు శ్రమ అని సిద్ధాగౌడ్ లొట్లు కోసుకొని వచ్చాడు. ఆ రోజు చివరి పోతుతాడు కల్లు వాడిక దారునికి పోశాడు. అప్పటికే కట్టమీద పరుపుతాడు ఉట్టగీస్తున్నాడు. సిద్ధాగౌడ్ ఉట్టగీసిన తాడు గెలనుండి ఉట్టిపడే చుక్కలను తాడు భూ భాగాన ఎటు నాలుగు మీటర్లు పచ్చటి గడ్డి మొలిచేది. వృత్తిలో ఎంతో నైపుణ్యం ఉంటే తప్ప గడ్డి మొలవదు. ఈ గడ్డిని కుందేలు, లేగదూడలు ఇష్టంగా మేస్తాయి.

సిద్ధాగౌడ్ పరుపుతాడు చెట్లకు బింగులు కట్టి ఒకేసారి ఆరులొట్లు వేసుకుని కట్టమీద రదస్థంభంతాడు ఎక్కుతున్నాడు. అప్పటికే వడగండ్లు మొదలైనవి. తాడుపై ఏ మాత్రం తడిలేదు. పరుపుతాడు చాలా నున్నగా ఉంటుంది. చెట్టు ఎక్కినకొద్ది కాళ్ళు జారుతున్నవి సిద్ధాగౌడ్ కాళ్ళు ఒడగాడుపుకు తడి ఆరినవి. సగం తాడుపైకి వెళ్ళాడు సిద్ధాగౌడ్. వడగాడుపు వల్ల కాళ్ళు, చేతులు పట్టు ఇవ్వడంలేదు. తాటి చెట్టు వడగాడుపుకు కల్లుపడి అక్కడక్కడ బక్కగా ఉంది. పైకి వెళ్ళలేని పరిస్థితి. అయినా మొండిగా ఏమైనా సరే అని చెట్టుపైకి వెళుతూనే వున్నాడు. ఒక్కసారి సునామిలా వచ్చింది సుడిగాలి. మోకు గుజి జారి సిద్ధాగౌడ్ దభాల్న తాడు మొదట్లో పడ్డాడు. శరీరమంతా రక్తం అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. పక్కనేవున్న ఇతర

పనివారు సిద్ధాగౌడ్‌ని ఊళ్ళోకి ఎడ్లబండిలో తీసుకువెళ్ళారు. ఊళ్ళో ప్రాథమిక చికిత్స చేసిన తరువాత వరంగల్. యం.జి.యం. హాస్పిటల్‌కు తీసుకువెళ్ళండి అని చెప్పారు. తోటి కార్మికులు సిద్ధాగౌడ్‌ను వరంగల్ యం.జి.యం.కు తీసుకుపోయారు. డాక్టర్లు చికిత్స చేసిన తరువాత ఇతని కాళ్ళు, చేతులు నడుము విరిగింది. కాళ్ళు చేతులూ అతుకుతాయి కానీ నడుము మాత్రం అతుకదు అని చెప్పారు. వారంరోజుల తరువాత డాక్టర్లు సిద్ధాగౌడ్‌ని ఇంటికి తీసుకువచ్చారు. వికలాంగుడైన సిద్ధాగౌడ్‌ని ఎక్స్‌గ్రేషియో కోసం దరఖాస్తు చేసుకోమన్నాడు. గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి సొసైటీ అధ్యక్షుని ధృవీకరణపత్రం తీసుకుని ఎక్సైజ్ అధికారుల దగ్గరికి వెళ్ళింది సిద్ధాగౌడ్ భార్య. నా భర్త సిద్ధాగౌడ్ చెట్టుపై నుండి పడి కాళ్ళూ, చేతులు, నడుము విరిగింది అని సి.ఐ. గారితో మొరపెట్టుకుంది. అప్పటివరకు ఎక్సైజ్ వారికి సిద్ధాగౌడ్ తాడుపైనుండి పడిన విషయం తెలియదు. ఎక్సైజ్ వారు అనేక ప్రశ్నలతో సిద్ధాగౌడ్ చెట్టుపై నుండి ఎలా పడ్డాడు అని ఇబ్బంది పెట్టారు. చెట్టు పంచనామా చేయాలంటే మేము మీ ఊరికి రావాలి. దానికి జీపుఖర్చులు, మా ఖర్చులు కావాలి. మేము వస్తాం అని మొండికేసారు. కొంతమొత్తం వారికి ఇస్తే వారు జీపులో వచ్చి తాడు పంచనామా చేసుకుని తాటి చెట్టు నెంబర్, చెట్టుపై నుండి పడినపుడు దగ్గరవున్న వ్యక్తులపేర్లు రాసుకొని వచ్చారు. తరువాత డాక్టర్ సర్టిఫికేట్, పంచనామా రిపోర్టు సిద్ధాగౌడ్ ఫోటోలు అన్ని జతచేసి ఎక్సైజ్ సర్కిల్ ఆఫీసులో ఇవ్వడానికి వెళ్ళింది. అక్కడ పోగానే ఎక్సైజ్ ఆఫీసుముందు తెల్లటి ఖద్దరు బట్టలు వేసుకుని మోటారు సైకిల్‌పైన నిల్చున ఒక బ్రోకర్ సిద్ధాగౌడ్ భార్యను పిలిచి ఇటురావమ్మా అని పిలిచాడు. ఏంది సార్ పిలిచారు అంటూ దగ్గరికి వెళ్ళింది. ఏమైంది నీ భర్త తాడుపై నుండి పడినాడా నేను నీ డబ్బులు తొందరగా రావడానికి ప్రయత్నం చేస్తాను. ఆ సర్టిఫికేట్స్ నాకు ఇవ్వు అన్నాడు. దానితో సిద్ధాగౌడ్ భార్య సర్టిఫికేట్స్ అన్ని ఆయన చేతిలో పెట్టింది. తర్వాత ఆ బ్రోకర్ ఇందుకు కొంత డబ్బు ఖర్చు అవుతుంది అని ఐదు వేలు రూపాయలు అడిగాడు. ఐదువేలు మరునాడు తీసుకువస్తుంది. బ్రోకర్

డబ్బులు తీసుకుని నెలరోజుల తర్వాత కలవమని తన అడ్రసు కార్డు ఇస్తాడు. నెల రోజుల తర్వాత వెళ్ళి కలుస్తుంది సిద్దాగౌడ్ భార్య డిపార్టుమెంట్‌లో డబ్బులు లేవట మరోనెల రోజులు ఆగాలి అని చెప్పాడు. ఇలా రోజులు నెలలు గడుస్తూనే వున్నాయి. వృత్తిచేస్తేనే వెళ్ళే కుటుంబాలు పని లేకపోవడంతో ఆకలి పస్తులతో గడుపుతున్నారు. సిద్ధాగౌడ్ భార్య ఎక్స్‌గ్రేషియో కోసం కాళ్ళు అరిగేలా తిరుగుతుంది. అయినా ఫలితం లేదు. ఒక ప్రక్కన వికలాంగుడైన భర్త మరో ప్రక్క చిన్న పిల్లలు వీరిని చూసుకోవాలి కూలీనాలీ చేసుకుని బ్రతుకు వెళ్లదీస్తుంది సిద్దాగౌడ్ భార్య.

ప్రాణంతీసిన మూడనమ్మకం

మూడనమ్మకం మనిషీ ప్రాణాలను తీసింది. గ్రామాల్లో ఈర్ష్య, ద్వేషాలు, పగ ప్రతికారాలు, కక్షలు, ఎక్కువగా ఉంటాయి. అసలు వియానికి వస్తే నల్లగొండ జిల్లాలోని ఓ గ్రామం హైవేకు ఆనుకోని ఉన్న గ్రామం వృత్తిలో నైపుణ్యత కలిగిన యాదగిరిగౌడు కల్లు గీయడంలో ఎంతో నేర్పరి. గ్రామాల్లో తాటి చెట్లకు పేరు పెడుతుంటారు. అర్జునుడు, కర్ణడు, ఎన్.టి.ఆర్. నాదేండ్లబాస్కర్ రావు, లక్ష్మి, సరస్వతి, పార్వతి, బీముడు, రాముడు చిన్నదొర, పెద్దదొర, ఈవిధంగా తమకు ఇష్టమైన పేర్లను గ్రామాల్లో గౌడులు పెట్టుకోవడం అరుదుగా జరుగుతుంది. ఐతే గ్రామాల్లో కొత్తగా తాడును చుట్టు పట్టిన వారు ఆ యొక్క తాడు పేరును నిర్ణయించడం అరుదుగా జరగడం ఆనవాయితి. యాదగిరిగౌడ్ కొత్తగా పరుపుతాడును చుట్టు పట్టాడు. ముద్దుగా, బొద్దుగా ఉన్న ఆ తాడు పేరు. ఎంతో ప్రేమతో తన భార్య పేరైన కృష్ణవేణి అని పెట్టుకున్నాడు. మరుసటి సంవత్సరం యాదగిరి గౌడు తాళ్ళ పంపకంలో కృష్ణవేణి తాడి చెట్టు తన వాటాకు వచ్చిన పంపకంలో పట్టు కోవడం జరిగింది. మొదటి సంవత్సరమే కృష్ణవేణి తాడు పుష్కలంగా కల్లు పారింది. రెండవ సంవత్సరం కృష్ణవేణి తాడు మొదటి పట్టు తాడు అయింది. ఈసారి దాన్ని యాదగిరి గౌడు పట్టుకోవడం జరిగింది. ఈవిధంగా సంవత్సరాలు గడిచినవి. యాదగిరి గౌడ్‌కు వృత్తితోపాటు ఇంత వ్యవసాయం

ఉంది. దానితో పాటు, గ్రామంలో కరెంటు పని చేసేవాడు ఉన్నంతలో యాదగిరి గౌడు ఆర్థికంగా బలపడి ఇల్లు కొత్తగా నిర్మించడం వ్యవసాయ భూమి కొనడం జరిగింది. మళ్లీ కొత్త మాముల వచ్చింది. ఆ సంవత్సరం యాదగిరి గౌడు మొదటి పట్టుగా కృష్ణవేణి తాడు పట్టుకున్నాడు రోజులు గడుస్తున్నవి. యాదగిరి గౌడుపైన ఎవరికో ఈర్ష్య, ద్వేషం, అసూయ, పగ, పెరిగినవి. ఎలాగైన దెబ్బ తీయాలని అనుకున్నారు. ఎవరితో గొడవ పడని యాదగిరి గౌడు తన పని తాను చేసుకుంటు పోయేవాడు. రోజు ఉదయాన్నే కల్లు గీయడానికి వెళ్ళిన యాదగిరిగౌడు తాడు వద్ద, కుంకుమ, పసుపు నిమ్మకాయలు కోసి ఉన్నవి. యాదగిరి గౌడు ఆందోళన చెందాడు, ఎంతో ప్రసంతంగా ఉండే యాదగిరి గౌడులో అలజడి మొదలైంది. వృత్తిలో ఏకాగ్రతను కోల్పోయాడు. అయిన నిగ్రహించుకొని వృత్తి చేస్తున్నాడు. మళ్లి కొన్ని రోజులకు మళ్లి పసుపు, కుంకుమ నిమ్మకాయలు తాటి చెట్టు వద్ద ఉన్నాయి. దానితో యాదగిరి గౌడుకు విషయం తెలిసి పోయింది. నన్ను ఎవరో చేతబడి చేస్తున్నారు అని అనుకున్నాడు. శాస్త్రీయంగా ఆలోచించకపోవడం, సమస్యను అతిగా ఆలోచించడంవల్ల యాదగిరి గౌడు అనారోగ్యానికి గురి అయినాడు, ఒకరోజు తాళ్లకు పోయి వచ్చిన యాదగిరి గౌడు కరెంటు పనిమీద ఊరిలోకి వెళ్లాడు అక్కడ కరెంటు షాకు గురై తీవ్రమైన గాయాల పాలు అవుతాడు. వృత్తిలో ఏకాగ్రత కోల్పోయి యాదగిరి గౌడు, సమస్యను అతిగా ఆలోచించడంవల్ల ప్రమాదం జరిగింది. కొన్ని రోజులు గడిచినవి. యాదగిరి గౌడు మళ్లీ వృత్తి చేస్తున్నాడు. సమస్య మళ్లీ పునరవృత్తం అయింది. తాడువద్ద మళ్లీ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ పడి ఉన్నవి. కరెంటుషాకు గురై అపుడపుడే కోలుకున్న యాదగిరి గౌడు మళ్లీ తాడు వద్ద దాన్ని చూసి తీవ్రమైన మానసిక క్షోభకు లోనైనాడు. దానితో మానసిక అబద్రతకు గురైనాడు. ఒకరోజు పనిలో కల్లు గీయడానికి వెళ్లాడు. కల్లు వడుస్తూ కాలుజారి పడిపోయాడు. తాడుపై నుండి పడడంతోనే యాదగిరిగౌడ్ ప్రాణాలు వదిలినాడు. యాదగిరిగౌడు, బార్య కృష్ణవేణి ఇద్దరు పిల్లలు రోదిస్తున్నారు. ఊరు ఊరు యాదగిరి గౌడును చూడడానికి వచ్చారు.

గ్రామాల్లో నాటుకున్న మూడనమ్మకాలు మనుషులపై తీవ్ర మైన ప్రబావం చూపుతున్నవి. మనుషుల్లో తెలియని బయాన్ని కొన్ని అసాంఘిక శక్తులు సృష్టిస్తున్నవి. దీన్ని నుండి గౌడులు బయట పడాలి. శాస్త్రీయంగా ఆలోచించాలి. మంత్రాలకు, చింతకాయలు రాలవు అని తెలుసుకోవాలి. చైతన్య పూరితమైన ఆలోచనతో ముందుకు పోవాలి. గౌడులు గ్రామాల్లో ఇలాంటి విషయాలపైన సంఘటితమై మూడనమ్మకాలకు వ్యతిరేఖంగా ఐక్యంగా ఇతర సామాజిక తరగతులను కలుపుకొని ఉద్యమించాలి. మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. గ్రామాల్లో ప్రశాంతకు గౌడులు గైడుగా ఉండాలి.

రాష్ట్రంలో కల్లుయొక్క రేట్ల పట్టిక

రాష్ట్రంలో కల్లుగీత వృత్తికి ఎన్నో రకాల సమస్యలు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నవి. అందులో ప్రదానమైనది కల్లుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక విదమైన రేటు (దర) లేకపోవడం. గ్రామాల్లో మారుతున్న పరిస్థితుల్లో అన్ని రకాల వస్తువుల రేట్లు ఒకటికి రెండింతలు అవుతున్నాయి. నిత్యావసర వస్తువుల రేట్లు నుండి అన్ని గృహ అవసర వస్తువుల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నవి. ఇక్కడ మాత్రం కల్లు ధర మాత్రం సంవత్సరాల నుండి గ్రామాల్లో సీసా 10/ రూపాయలు, 8/ రూపాయలు, 5/ రూపాయలు మాత్రమే ఉంది. రేటు నిర్ణయించేది గ్రామాల్లో తాగే వారే నిర్ణయిస్తుస్తున్నారు. రేటును గౌడు నిర్ణయించే అవకాశం లేకుండ పోతుంది. దీన్ని మార్చవలసిన అవసరం ఈ రోజు ఎంతైనా ఉంది. ఎందుకంటే ప్రతి వస్తువు రేటును ఉత్పత్తిదారుడు నిర్ణహిస్తున్నాడు. వినియోగదారుడు ఎక్కడ నిర్ణయించడంలేదు. కొన్ని విషయాలను గమనించినపుడు ఎంతో ఆచర్యానికి గురికావలసి వస్తుంది. ప్రదానంగా ఒక బీరు దర 75 రూపాయలు ఉంటుంది. దాని దర నిర్ణయించేది ఉత్పత్తిదారుడే. ఒక సబ్బు దరను నిర్ణయించేది

ఉత్పత్తిదారుడే. పది సంవత్సరాల క్రితం సబ్బు బీరు దరలు నేడు రెండింతలు అయినవి. అదే కల్లు పది సంవత్సరాలనుండి నేటి వరకు అదే దర ఉంటున్నది. దీన్ని ఈ రోజు అనేక కులాలు వారి యొక్క కులం ఉత్పత్తి రేట్లను ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధంగా ఉండే విధంగా చర్యలు తీసుకొంటున్నారు. వ్యవసాయ కూలీల రేట్లను ఆ సంఘాలు ప్రకటిస్తున్నవి. రైతులకు గిట్టు బాటు దర కోసం రైతు సంఘాలు ఉద్యమిస్తున్నాయి. ఇక్కడ రైతు, కూలీలు దాన్యం, కూలీ రేట్లు పది సంవత్సరాల్లో ఇప్పటికి రెట్టింపు అయింది. అదే కల్లు రేటు అదేవిధంగా ఉన్నాయి. ఇక్కడ కల్లు రేట్లను రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రకాలుగా విభజించడం జరిగింది. కల్లు యొక్క డిమాండ్‌ను బట్టి దీనిని గుర్తించడం జరిగింది. దానిని పట్టణ, మండల, మేజర్ గ్రామాలు, మారుమూల గ్రామాలుగా వర్గీకరించడం జరిగింది.

పట్టణాలలో ఒకసీసా దర = 30 రూపాయలు

మండలస్థాయి పట్టణంలో సీసాదర = 25 రూపాయలు

మేజర్ గ్రామాలు, హైవేకు ఆనుకొని ఉన్న గ్రామాలు సీసా దర = 20 రూపాయలు

మారుమూల గ్రామాలు వణాలు ఎక్కువగా ఉన్న గ్రామాలు సీసాదర = 15 రూపాయలు

ఈ యొక్క దర గ్రామంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులను పిలిచి వర్తమాన పరిస్థితులను సామాజికన పరిస్థితులను వివరించాలి. కల్లు రేట్లను గౌడులే నిరర్ణయించవలసిన అవసరం ఉంది.

భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో గౌడ కల్లుగీత కులాలు


భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో గౌడ కల్లు గీత కులాలు ఎంతో రాజకీయ, ఆర్థిక, విద్యా, సామాజిక రంగాల్లో చైతన్యం కలిగి ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టి ఎంతో రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రధానంగా ఇక్కడ గౌడులు ఇన్ని రాష్ట్రాల్లో ఇంత జనాభా కలిగి వున్నదని చాలావరకు తెలియదు. దానికి ప్రదాన కారణం కులం మొత్తానికి (ఒకే నామం) ఒక పేరుతో పిలువక పోవడమే. దానితో పాటు కొన్ని రాష్ట్రాల్లో గౌడులు బి.సిలుగా మరికొన్ని రాష్ట్రాల్లో ఎస్సిలుగా ఉన్నారు. ఏది ఏమైన సంస్కృతి సాంప్రదాయంలో ఆచార వ్యవహారలు, దేవతలు, కులపురాణం అన్ని ఒకే విధంగా ఉంటాయి. ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయ పరిస్థితులు ఆయా రాష్ట్రాల బౌగోళిక పరిస్థితుల వల్ల ఎక్కువ, తక్కువగా ఉన్నాయి. బాగ చైతన్యం కలిగిన రాష్ట్రాల్లో గౌడులు అధికారంలోకి వచ్చారు. అక్కడ వృత్తి కూడ ఎంతో అభివృద్ధి చెంది ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా గౌడులకు ఎంతో మేలుజరుగుతుంది. ఐతే ఇక్కడ ఒక్కటే తీవ్రమైన నష్టం ఏమిటి అంటే భారతదేశ వ్యాప్తంగా గౌడులను ఐక్యం చేయకపోవడం. ఒక పేరున గౌడులు పిలువబడకపోవడం జాతీయ స్థాయిలో గౌడ సెమినార్స్ బహిరంగ సభలు నిర్వహించక పోవడం ఎంతో నష్టంగా ఉంది. అదే యాదవ, వైశ్య, అగర్వాల్, దళితులు, జాతీయంగా ఏకం అవుతున్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మన గౌడ కులంపేరుతో జాతీయ స్థాయిలో ఏకం కావలసిన అవసరం ఉంది. దానితో ఎంతో చైతన్యం కలిగిన గౌడులు జాతీయ స్థాయిలో మనకు రావలసిన రాజకీయ వాట, జాతీయ స్థాయిలో గౌడవృత్తి విద్య, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలో ఏకం చేసి ముందుకు వెలితే ఎంతో రాజకీయ భవిష్యత్తు గౌడకులానికి ఉంటాయి. భారతదేశవ్యాప్తంగా గౌడకులాలు వివిధ రాష్ట్రాల్లో ఉన్నారు. వారి వివరాలు.

ఈడిగ, బండారీ, బిల్వా, పూజరీ, దేవరా, దేశ బండారీ ఎల్వా, ఎజవ, గమల్లా, గౌండ్ల, నాడర్, నామదారీ, క్యాన్, తియ, గౌడ్, కలాల్, దేవరమాక్కుల, దేవరకల్వాలు, ఎలెపైకారు, ఎలెపైకు హైలవన్, మైలారీ బల్లులాన, నామరారి, తియ్యన్, తియ్య, ఎలిగ అలర్ శాస్త్రీయ, శెట్టిబలిజ, శ్రీశైన, యాత, బిల్వా

ఉద్యమాలకు ఉద్యమ సాహిత్యానికి సహకరించండి!

రాష్ట్రంలో చేపడుతున్న కల్లుగీత, గౌడ ఉద్యమాలకు ఉద్యమ సాహిత్యానికి సరైన ప్రోత్సాహం లేకుండా పోతుంది. అనేక సందర్భాల్లో ఉద్యమాలకు ఉద్యమ సాహిత్యానికి సరైన ప్రోత్సాహం లేక, ఉద్యమ నాయకులు, సాహితి ఉద్యమకారులు నిరుత్సాహానికి గుర అవుతున్నారు. ఎన్నో త్యాగాలు చేసి ఎంతో భవిష్యత్ ఉన్న కులంకోసం వృత్తి ఉద్యమాలకోసం గౌడుల రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఎదుగుదల కోసం పనిచేస్తున్న ఎంతోమంది ప్రతిభావంతులు ఈరోజు గౌడ కులానికి ఉండటం ఒక గొప్పవరం. ఏ కులం కోసం ఇంతమంది ఉద్యమాకారులు, సాహిత్య ఉద్యమకారులు ఎ కులంలో పనిచేయడంలేదు. ప్రతిభావంతులైన ఎందరో విద్యావంతులు మేదావులు, మొత్తం పూర్తి సమయం గౌడ ఉద్యమాలకు ఉద్యమ సాహిత్యం కోసం ఎంతో కృషి చేస్తున్నారు. అయితే వారికి సరైన ప్రోత్సాహం లభించడంలేదు. అంతే కాకుండ ఉద్యమకారులను సాహితి ప్రచారకులను చిన్నచూపు చూడడం, సరైన పద్ధతిలో అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది. ఉద్యమ కారులను, సాహితీ ప్రచారకులను ఎట్టి పరిస్థితుల్లో నిరాష పరచవద్దని, వారికి వీలైనంత వరకు సహాయ సహకారాలు అందించవలసిన అవసరం ఉంది. ఈరోజు గౌడ ఉద్యమం ఎంతో వెనుకబడి ఉంది. సమస్యలు ఎన్నో పరిష్కారం కాకుండ పెండింగ్‌లో ఉన్నాయి. ఇంక ఎన్నో సమస్యలు సారించుకోవలసిన అవసరం మన ముందు ఉంది. ఈరోజు అనేక కులాలు వారి

కులచైతన్యం కోసం, హక్కుల కోసం ఉద్యమకారులను, సాహితి ప్రచారకులకు ఎంతో సహకరిస్తున్నారు. వారి ఉద్యమాలు కూడా విజయవంతం అవుతున్నాయి. మన గౌడ సోదరులు సైతం ఆవిధంగా మన గౌడ ఉద్యమాలకు సాహితి ప్రచురణలకు సహకరించి గౌడ ఉద్యమంకు సహకరించండి. మన సమస్యలు సాధించుకుందాం. ఆలోచించండి!




గౌడ అస్థిత్వం పుస్తకావిష్కరణ సందర్భంగా టి.దేవేందర్‌గౌడ్ ఆవిష్కరిస్తున్న సందర్భం



ఋణాల మాఫీ పావులావడ్డీ ఋణాలు వృత్తి రక్షణ గురించి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిని కలిసిన సందర్భం.



గౌడ అస్థిత్వం పుస్తకావిష్కరణ సందర్భంగా ఎమ్మెల్సీ నాగుపురి రాజలింగంగౌడ్ సన్మానిస్తున్న దృశ్యం



గౌడ మహాగర్జన సదస్సులో దేశిని చిన్నమలయ్య ఎక్స్ ఎం.ఎల్.ఎ. గారితో



గీత వృత్తిదారుల రాష్ట్ర సదస్సులో...



గోపా సదస్సులో మాట్లాడుతున్న అంబాల నారాయణగౌడ్



గౌడ్ రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న అంబాల నారాయణగౌడ్



గౌడ అస్థిత్వం అభినందన సభ జనగాంలో



దేశిని చిన్నమల్లయ్యగౌడ్



పల్లెలక్ష్మణ్‌గౌడ్



పంజాలజైహింద్‌గౌడ్



అయిలివెంకన్నగౌడ్



చింతల మల్లేష్‌గౌడ్



కూడిగాడసత్యనారాయణగౌడ్



పంజాలరామంజనేయులుగౌడ్



కందుకూరి మల్లేష్‌గౌడ్



బజారురామరాజుగౌడ్



అనంతరాములుగౌడ్



కొత్త మైలయ్యగౌడ్



గుండు కృష్ణమూర్తిగౌడ్



అన్మంతుగౌడ్



అంబాల దేవేందర్‌గౌడ్



రంగుల వెంకటేష్‌గౌడ్



వి.బాలకృష్ణగౌడ్